1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 3 సంచిక : 18 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 19 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 18 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 19 January 2026 PAGES : 8 PRICE : 3/-


## భారత్‌లో ఏఐ సేవలకు అమెరికన్లు ఎందుకు చెల్లిస్తున్నారు?: ట్రంప్ సలహాదారు




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 18)

భారత్ వంటి ఇతర దేశాల్లో కృత్రిమ మేధ సేవల కోసం అమెరికన్ వనరులను ఉపయోగించడాన్ని ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. చాట్‌జీపీటీ వంటి ప్లాట్‌ఫామ్‌లు అమెరికా భూభాగంపై ఇక్కడి విద్యుత్తును ఉపయోగించి పనిచేస్తున్నాయని.. కానీ, భారత్ వంటి దేశాల్లో పెద్ద సంఖ్యలో వినియోగదారులకు సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. ఓ అమెరికన్ ఛానల్‌లో వైట్ హౌస్ మాజీ ప్రధాన వ్యూహకర్త స్టీవ్ బానన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో నవారో -మిగతా 2లో

## చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్: చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 18)

ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. "ఎన్టీఆర్.. సినీ వినీలాకాశంలో ధ్రువతార.. రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడు. తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు. తెలుగువారి ఆత్మ గౌరవం కోసం ఆయన చేసిన పోరాటం ప్రాతఃస్మరణీయం. రెండు రూపాయలకు కిలో బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం. ఆయన వేసిన బాట మన అందరికీ అనుసరణీయం"అని చంద్రబాబు పేర్కొన్నారు.

# రౌడీయిజం చేస్తామంటే కుదరదు..

## ఇక్కడ ఉన్నది సీబీఎన్ : చంద్రబాబు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 18)

తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకే తెదేపాను ఎన్టీఆర్ స్థాపించారని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు (జఞ్హుఅంతీఝుఝఎబ) అన్నారు. మదరాసి అని అవహేళన చేస్తే.. తెలుగుజాతి అనేది ఒకటి ఉందని ఆయన గుర్తుచేశారని చెప్పారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆయన విగ్రహానికి చంద్రబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. "బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లను ఎన్టీఆర్ తీసుకొచ్చారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా కల్పించారు. ఆయన పార్టీ పెట్టకముందు పెద్దగా చదువుకోని వ్యక్తులే ఎక్కువగా రాజకీయాల్లో ఉండేవారు. చదువుకున్నవారికే ఎన్టీఆర్ ప్రాధాన్యత ఇచ్చేవారు. తితిదేలో అన్నదాన కార్యక్రమాన్ని మొదలుపెట్టింది ఎన్టీఆరే. ఆయన వచ్చాకే కృష్ణా మిగులు జలాల్లో మనకూ హక్కు ఉందని చెప్పారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.

రాష్ట్రంలో సూపర్‌సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేశాం. రాష్ట్రంలో త్వరలో 700 అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నాం. ఉగాది రోజున మరో 5లక్షల గృహప్రవేశాలు ఉంటాయి. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలను అమలు చేస్తున్నాం. మన పూర్వీకులు ఇచ్చిన భూమికి.. గత పాలకులు ఫొటోలు పెట్టుకున్నారు. ఎక్కడికి వెళ్లినా 80 శాతం ఫిర్యాదులు భూములపైనే వస్తున్నాయి. గత ప్రభుత్వంలో రూ.700 కోట్లు ఖర్చు పెట్టి సర్వే రాళ్లపై వాళ్ల ఫొటోలు వేయించుకున్నారు. ఉద్యోగుల బకాయిలు చెల్లించి నిజమైన సంక్రాంతి కానుక ఇచ్చాం. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి వచ్చాయి. ప్రధాని మోదీ నాయకత్వానికి పూర్తిగా సహకరిస్తూ కీలకపాత్ర పోషిస్తున్నాం. తెదేపా పని అయిపోయిందన్న ప్రతి ఒక్కరి పని అయిపోయింది. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. దేశం, రాష్ట్రం బాగుండాలనే కోరుకున్నాం. నన్ను నడిపిస్తున్న తెదేపా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు.

గొంతుమీద కత్తిపెట్టి పార్టీని విడిచిపెట్టమంటే.. ప్రాణాలు వదిలే కార్యకర్తలు ఉన్నారు. తెదేపా పని అయిపోయిందన్న ప్రతి ఒక్కరి పని అయిపోయింది. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రం ప్రశాంతంగా ఉంటుంది. నాపై దాడి జరిగినా భయపడకుండా ప్రజలు సురక్షితంగా ఉండాలని పోరాటం చేశా. రౌడీలకు రాష్ట్రంలో చోటు లేదని చెప్పిన పార్టీ తెదేపా. కొంతమంది రాజకీయ పార్టీల ముసుగులో రౌడీయిజం చేస్తున్నారు. రాష్ట్రంలో రౌడీయిజం చేస్తామంటే ఊరుకోం. ఇక్కడ ఉన్నది ఎన్డీఏ ప్రభుత్వం.. సీబీఎన్ అని గుర్తుంచుకోవాలి. కక్ష సాధించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదు. ఈ రాష్ట్రం ఏమవుతుందన్న వాళ్లకు 18 నెలల్లో సమాధానం చెప్పాం. -మిగతా 2లో

## 'అభివృద్ధి అజెండా లేనందువల్లే'.. కాంగ్రెస్‌పై ప్రధాని విమర్శలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 18)

కాంగ్రెస్ ప్రతికూల రాజకీయాలను దేశ ప్రజలు తిరస్కరిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశవ్యాప్తంగా భాజపాకు ప్రజల్లో మద్దతు పెరుగుతోందన్నారు. ప్రజల మొదటి ఎంపికగా తమ పార్టీ మారిందన్నారు. ఓటర్లు సుపరిపాలన, అభివృద్ధిని కోరుకుంటున్నారని.. బిహార్ ఎన్నికలు, తిరువనంత పురం, ముంబయి స్థానిక ఎన్నికల్లో ఈ విషయం స్పష్టమయ్యిందన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న -మిగతా 2లో

## సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఎన్టీఆర్ బతికే ఉంటారు: నందమూరి బాలకృష్ణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 18)

సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని ఆయన కుమారుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఘాట్ వద్ద కుటుంబసభ్యులతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని తదితరులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మీడియాతో బాలకృష్ణ మాట్లాడారు. ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. "మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరం.. అవి ఎన్టీఆర్‌లో ఉండేవి. సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఆయన బతికే ఉంటారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారు. ప్రతిపాత్రలోనూ పరకాయ ప్రవేశంతో నటనలో ఎన్నో ప్రయోగాలు చేశారు. తెదేపాను స్థాపించి -మిగతా 2లో

## విదేశాల్లోలా మనకూ అధునాతన రైళ్లు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 18)

అభివృద్ధి చెందిన దేశాలను గమనిస్తూ మనకూ అలాంటివి వస్తాయా అని ఒకప్పుడు అనుకునేవాళ్లమని, ఇప్పుడు ఆ కలలన్నీ సాకారం అవుతున్నాయని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. దేశంలోనే మొట్టమొదటిదిగా హౌడా-గువాహటి మధ్య నడిచే వందేభారత్ స్లీపర్(ఏసీ) రైలును శనివారం మాల్దా టౌన్ రైల్వేస్టేషన్లో ఆయన ప్రారంభించారు. దీంతోపాటు న్యూజల్పాయ్‌గుడి నుంచి నాగర్‌కోయిల్, తిరుచిరాపల్లిలకు; అలీపుర్‌ద్వార్ నుంచి బెంగళూరు, ముంబయి (పన్వేల్)లకు వెళ్లే నాలుగు అధునాతన 'అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్' రైళ్లకు వర్చువల్‌గా చూపించారు. గువాహటి నుంచి హౌడాకు వచ్చే వందేభారత్ స్లీపర్ రైలుకు కూడా ఆయన వర్చువల్‌గా జెండా ఊపారు. పశ్చిమబెంగాల్‌లో రూ.3,250 కోట్ల వ్యయమయ్యే వివిధ రోడ్డు, రైలు ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..' బెంగాల్లో చేపట్టిన ప్రాజెక్టులు, ముఖ్యంగా నూతన రైళ్లు ఈ ప్రాంత యువతకు సాధికారత కల్పిస్తాయి. రవాణా సదుపాయాలను ఆధునికీకరించడంతోపాటు దేశం స్వయంసమృద్ధి సాధించేలా చేస్తున్నాం. ఇప్పుడు అమెరికా, ఐరోపా కంటే మన దేశంలోనే ఎక్కువ రైలింజిన్లు, బోగీలు తయారవుతున్నాయి.

ఆధునిక భారతంలో ఓ మైలురాయిలా నిలిచేలా వందేభారత్ స్లీపర్ రైళ్ల ప్రస్థానం మొదలైంది. సమీప భవిష్యత్తులో దేశవ్యాప్తంగా వందేభారత్ స్లీపర్ రైళ్లు -మిగతా 2లో

## పర్యావరణాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి పరుగులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 18)

రాజమహేంద్రవరం: ప్రధాని మోదీ సారథ్యంలో కేంద్రం సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం పర్యావరణాన్ని రక్షించుకుంటూ, రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. ఈ ప్రయత్నాలలో గ్రీన్ అమ్మోనియో ప్రాజెక్ట్ కీలకమైన ముందడుగని, పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహిస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలపాలన్నదే తమ లక్ష్యమన్నారు. కాకినాడలో శనివారం గ్రీన్ కో, ఏఎం గ్రీన్ ఆధ్వర్యంలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్






అమ్మోనియా ఉత్పత్తి ప్లాంటు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలను ఎలా ఇబ్బంది పెట్టారో అందరికీ తెలుసు. కూటమి ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడులకు ఇబ్బంది లేకుండా ఆరోగ్యకర వాతావరణం ఉండాలని సీఎం సూచించారు. 495 ఎకరాల్లోని ప్రస్తుత ప్లాంట్‌లో ఏడాదికి 15 లక్షల టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి లక్ష్యం. భవిష్యత్తులో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చే బలమైన కంపెనీగా తయారుచేయడం అభినందనీయం. ఈ సంస్థ గ్రీన్ అమ్మోనియా ఎగుమతికి జర్మనీకి చెందిన యూనిపర్‌తో ఒప్పందం చేసుకుంది. దేశం నుంచి -మిగతా 2లో

## కులాల మధ్య వైకాపా నేతల చిచ్చు కొల్లు రవీంద్ర




(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 18)

పల్నాడు జిల్లా పిన్నెల్లిలో ఇటీవల జరిగిన వ్యక్తిగత గొడవకు వైకాపా నేతలు రాజకీయ రంగు పులిమి కులాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు చేసిన అరాచకాల్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకమని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అసాంఘిక శక్తుల మీద నిఘా పెట్టినట్టు వివరించారు.

## విద్వేషాలు రెచ్చగొట్టడమే జగన్ రాజకీయం


(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 18)

కులాల మధ్య చిచ్చుపెట్టడం, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడమే వైకాపా అధినేత జగన్ రాజకీయమని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. వైకాపా 11 సీట్లకు పడిపోయినా ఆయన



బుద్ధి మారలేదని మండిపడ్డారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరులతో పార్థసారథి మాట్లాడారు. "రాష్ట్రాభివృద్ధి, పెట్టుబడులపై వైకాపా నాయకులు విషం చిమ్ముతున్నారు. పీపీపీ విధానంలో ముందుకొచ్చే వారిని 'మేం వస్తే అరెస్టు చేస్తాం' అంటూ జగన్ హెచ్చరించడం దారుణం. 2019 ఎన్నికల సమయంలో అమరావతే రాజధాని అని ఆయన చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో విధ్వంసం సృష్టించారు" అని పార్థసారథి దుయ్యబట్టారు.

## మాగుంట కార్యాలయంలో అల్పాహార విందులో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఛైర్మన్‌లు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)**

స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతికి ఒంగోలు విచ్చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలకు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి నివాసంలో ఆదివారం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అల్పాహార విందులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, కనిగిరి ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్, నగర మేయర్ గంగాడ సుజాత మద్దిపాడు మండల సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దుద్దాం - వీరయ్య






**(షణ్ముఖ వెలుగు, చినగంజాం, జనవరి 18)**

ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని మండల అధ్యక్షుడు పోద వీరయ్య అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా చిన్నగంజాం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పోద వీరయ్య ఆద్వర్యంలో పార్టీ శ్రేణుల సమక్షంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ నందమూరి తారకరామారావు ఎంతో నిబద్ధత కలిగిన నాయకుడని పేద ప్రజలకు కూడు గూడు అనే నినాదంతో ప్రతి ఒక్క పేదవాడికి అన్నం మరియు ఉండడానికి నివాసం కల్పించిన మహానుభావుడని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ పాలనతో మండల వ్యవస్థ, ఆర్టీసీ డిపోలు,మహిళలకు ఆస్తి హక్కులు, రూ.2కే బియ్యం, పేదలకు పెన్షన్లు వంటి చారిత్రక నిర్ణయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానాయకుడిగా ఎన్టీఆర్‌ను కొనియాడారు. అనంతరం అన్నధనం నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని పంచాయతీల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కమిషనర్ మారుతీరావును కలిసిన పొదిలి కాపునాడు అధ్యక్షుడు వెలుగోలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 18)**

నూతన పొదిలి నగర పంచాయతీకమిషనర్ పదవి బాధ్యతలు స్వీకరించిన మారుతిరావు ను పొదిలి కాపునాడు అధ్యక్షుడు వెలుగోలు కాశి విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ, దాసరి మల్లీ, ఆకుల శివ, వి శివ, మలిశెట్టి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# రౌడీయిజం చేస్తామంటే కుదరదు..

ఇంగితం లేకుండా జగన్ వ్యాఖ్యలు

అవినీతి సొమ్ముతో మీడియా సంస్థ పెట్టిన పార్టీతో పోరాడాల్సి రావడం మన దౌర్భాగ్యం. క్రెడిట్ చోరీ అంటూ గ్రీన్ కో, భోగాపురం ఎయిర్‌పోర్టుపై సొంత మీడియాలో విషం కక్కుతున్నారు. ల్యాండ్, శాండ్, వైన్ వైకాపా క్రెడిట్. సైబరాబాద్, అమరావతి, కియా, భోగాపురం ఎయిర్‌పోర్ట్ మన క్రెడిట్. రెండింటికీ పొంతనే లేనప్పుడు క్రెడిట్ చోరీకి అవకాశం ఎక్కడుంది? సీఎం ఎక్కడుంటే అక్కడ రాజధాని అంటూ ఇంగితం లేకుండా జగన్ మాట్లాడుతున్నారు. బెంగళూరు, ఇడుపులపాయలో ఉంటే అది రాజధాని అవుతుందా?మూడు ముక్కలాటను ప్రజలు నమ్మలేదు కాబట్టే మూడు ప్రాంతాల్లో విజయం అందించారు. ఏపీ రాజధాని అమరావతి అని సగర్వంగా నినదిద్దాం" అని చంద్రబాబు అన్నారు.

## భారత్‌లో ఏఐ సేవలకు అమెరికన్లు ఎందుకు చెల్లిస్తున్నారు?: ట్రంప్ సలహాదారు

ఈమేరకు వ్యాఖ్యలు చేశారు.

"భారత్‌లో ఏఐ సేవల కోసం అమెరికన్లు ఎందుకు డబ్బులు చెల్లిస్తున్నారు? చాట్‌జీపీటీ అమెరికా గడ్డపై పనిచేస్తోంది. ఇక్కడి విద్యుత్తును ఉపయోగిస్తోంది. కానీ, భారత్, చైనా ఇలా ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో పెద్దఎత్తున వినియోగదారులకు సేవలు అందిస్తోంది" అని నవారో వ్యాఖ్యానించారు. అదే విధంగా అమెరికాలో వ్యవసాయ భూముల కొనుగోళ్లపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ సంస్థలు స్థానిక వ్యవసాయ భూములను వాస్తవ ధర కంటే పది రెట్లు ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇటువంటి ధోరణులు అమెరికాలో ఆహార ధరల పెంపునకు కారణం కావొచ్చన్నారు.

'చైనా, రష్యాలు పండగ చేసుకుంటున్నాయి'.. ట్రంప్ సుంకాలపై ఈయూ ఖండన

అమెరికాతో వాణిజ్యం, రష్యాతో కొనసాగిస్తున్న విధానాలపై భారత్‌ను లక్ష్యంగా చేసుకుని నవారో గతంలోనూ పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించారు. భారత్ అత్యధిక సుంకాలు విధించడం వల్ల అమెరికా ఉద్యోగాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. లాభం కోసమే ఆ దేశం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని, ఉక్రెయిన్‌తో మాస్కో చేస్తున్న యుద్ధాన్ని పోషిస్తోందని నోరు పారేసుకున్నారు. భారత్ ఈ వ్యాఖ్యలను కొట్టిపారేసింది. రష్యా (=బంంఋ) నుంచి తాము చమురు కొనుగోలు చేస్తోంది కేవలం ఇంధన భద్రత కోసమేనని పేర్కొంది.

# పర్యావరణాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి పరుగులు

యూరోపియన్ దేశాలకు జరుగుతున్న క్లీన్ ఎనర్జీ తొలి ఎగుమతి ఒప్పందం ఇదే. ఎరువులు, ఫార్మా, రసాయన, ప్లాస్టిక్ తయారీ పరిశ్రమల్లో గ్రీన్ అమ్మోనియా ముడిసరకుగా ఉపయోగపడుతుంది. చలమలశెట్టి అనిల్‌కుమార్ పద్నాలుగేళ్ల క్రితం చేతిలో డబ్బు లేకున్నా.. ఒక సంకల్పంతో ఉండేవారు. ప్రభుత్వ పెట్టుబడులు లేకుండా మహేశ్ కొల్లితో కలిసి ఏఎం గ్రీన్ కంపెనీ ఏర్పాటుచేశారు. జన్మస్థలమైన కాకినాడకు.. రాష్ట్రానికి, దేశానికి సేవ చేయడం అభినందనీయం" అని పవన్ చెప్పారు.

ఇది శుభ పరిణామం: పీవీఎన్ మాధవ్

ఏడాది క్రితం ప్రధాని మోదీ విశాఖలో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు అంకురార్పణ చేశారని.. ప్రస్తుతం కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు శుభ పరిణామమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. వాతావరణంలోని కర్బన ఉద్గారాలనే భూతాన్ని ఏఎం గ్రీన్ హరిస్తుందని చెప్పారు.

ఏఎం గ్రీన్ ప్రెసిడెంట్ కొల్లి మహేశ్ తమ సంస్థ ఏర్పాటు, లక్ష్యాల గురించి వివరించారు. సీఈఓ గౌతంరెడ్డి సంస్థతో వివిధ దేశాల ఒప్పందాల గురించి వివరిస్తూ ప్రతినిధులతో వర్చువల్‌గా మాట్లాడించారు. ఎంపీలు సానా సతీష్, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, హరీష్ మాథుర్, కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసనసభ్యులు పంతం నానాజీ, వనమాడి వెంకటేశ్వరరావు, జ్యోతుల నెహ్రూ, చినరాజప్ప, యనమల దివ్య, సత్యప్రభ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కాకినాడ ప్లాంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 'అభివృద్ధి అజెండా లేనందువల్లే'.. కాంగ్రెస్‌పై ప్రధాని విమర్శలు

అస్సాంలో మోదీ పర్యటించారు. కలియాబోర్ ప్రాంతంలో నిర్వహించిన సభలో మాట్లాడారు.

"దేశాన్ని ఎన్నో ఏళ్లు పాలించినప్పటికీ కాంగ్రెస్‌కు అభివృద్ధి అజెండా లేదు. అందువల్లే ఆ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టింది. చొరబాటుదారుల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం ఎన్నో ఏళ్లు కాంగ్రెస్ అస్సాంలో వారికి ఆశ్రయమిచ్చింది. ఆ పార్టీ హయాంలో పెద్ద మొత్తంలో చొరబాటుదారులు రాష్ట్రంలోకి వచ్చారు. కాంగ్రెస్ పెంచి, పోషించిన అక్రమ వలసదారులు ప్రజల భూములు ఆక్రమించుకుంటున్నారు. వారి సంస్కృతిపై దాడి చేస్తున్నారు. దీని వల్ల అస్సాం ప్రజల అస్తిత్వం ప్రమాదంలో పడింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం రాష్ట్రంలో ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మరిన్ని చర్యలు తీసుకుంటాం" అని మోదీ పేర్కొన్నారు.

## సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఎన్టీఆర్ బతికే ఉంటారు: నందమూరి బాలకృష్ణ

సంచలనం సృష్టించారు. కొంతమందికే పరిమితమైన రాజకీయ రంగాన్ని అందరికీ చేర్చారు. బడుగు, బలహీనవర్గాలకు చేయూత అందించారు. నేను తెలుగువాడినని ప్రతి ఒక్కరూ గర్వించేలా చేశారు. పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు ఆయన. అప్పట్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలు.. ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయి. ప్రజల వద్దకు పాలనను చేరువ చేశారు. తెలుగు గంగ, గాలేరు నగరిలాంటి ప్రాజెక్టులు తీసుకొచ్చారు. ఆయన స్ఫూర్తిని తెదేపా కొనసాగిస్తోంది"అని బాలకృష్ణ అన్నారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తెలుగువారి గుండెచప్పుడు, కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని చెప్పారు.

# విదేశాల్లోలా మనకూ అధునాతన రైళ్లు

అందుబాటులోకి వస్తాయి. ఇప్పటికే నడుస్తున్న 150 వందేభారత్ రైళ్లతో మన రైల్వేవ్యవస్థ ఆధునిక సొబగులు సంతరించుకుని వేగంగా పరుగులు తీస్తోంది' అని మోదీ పేర్కొన్నారు. త్వరలో పశ్చిమబెంగాల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తృణమూల్ సర్కారుపై మోదీ పలు విమర్శలు చేశారు. చొరబాటుదారులే బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ అని, అంతమాత్రాన మతువా వంటి శరణార్థులు కలవరపడాల్సిన అవసరం లేదని చెప్పారు. మమతాబెనర్జీ ప్రభుత్వ అండతో అక్రమంగా పెద్దఎత్తున వలసలు వస్తున్నవారితో రాష్ట్ర జనాభా స్వరూపమే మారిపోతూ అల్లర్లకు ఆజ్యం పోస్తోందన్నారు. బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. తాము బెంగాల్లో అధికారంలోకి వస్తే కఠిన చర్యలతో అక్రమ వలసదారుల్ని ఏరివేస్తామన్నారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమాను అమలుచేయని ఏకైక రాష్ట్రం బెంగాలేనని చెప్పారు. వందేభారత్ స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. కాగా మోదీని రాజకీయ పర్యాటకుడిగా పేర్కొంటూ ఆయన తమపై చేసిన ఆరోపణల్ని తృణమూల్ ఖండించింది. 2021 ఎన్నికల్లో భాజపా ఓటమి తర్వాత తమ రాష్ట్రానికి ఇచ్చిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

పశ్చిమబెంగాల్‌లోని మాల్దాలో హావ్‌డా-గువాహటి మధ్య దేశంలో తొలి వందేభారత్ స్లీపర్ రైలును ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ అస్సాంను అగౌరవపరిచిన కాంగ్రెస్ బెంగాల్ నుంచి శనివారం సాయంత్రం ఆయన అస్సాంకు చేరుకున్నారు. గువాహటిలో 10 వేల మంది కళాకారులు ప్రదర్శించిన బోడో జానపద నృత్యం 'బాగురుంబా'ను తిలకించి ప్రసంగించారు. అస్సాం సంస్కృతి, సంప్రదాయాలను కాంగ్రెస్ అగౌరవపరిచిందని ఆరోపించారు. చొరబాటుదారులను ఎర్రతివాచీతో స్వాగతించిన పార్టీ కూడా అదేనని చెప్పారు. మునుపటి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన పాపాలను భాజపా సర్కారు ప్రక్షాళన చేస్తోందని మోదీ చెప్పారు. కిక్కిరిసిన జనసందోహం మధ్య గువాహటిలో ఆయన 4 కి.మీ. పొడవున రోడ్డుషోలో పాల్గొన్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం మరికొన్ని కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. అనంతరం మళ్లీ బెంగాల్‌కు వెళ్తారు.

# చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 18)**

విశ్వ విఖ్యాత నట సార్వ భౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి కొత్త సినిమా హాలు సెంటర్ సంస్మరణ సభ, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు బి ఎన్ విజయ్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో సినిమాల నుండి రాజకీయాల్లో ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్నో సంస్కరణలను పెట్టాడని, పేద బడుగు బలహీన వర్గాల వారికి అన్ని రంగాలలో వ్యవస్థలలో సముచిత స్థానం కల్పించి, రాజకీయాలలో ఒక కొత్త ఒరవడి సృష్టించారని, ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు గొప్ప వ్యవస్థ, గొప్ప చరిత్ర అని ఆయన ఉన్నతిని తెలియజేశాడు. అంతటి మహనీయున్నీ స్మరించుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని తెలియజేశాడు. ఎన్టీఆర్ ఆశయ సాధన దిశగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ బలోపేతం చేశారని, పార్టీ ఎంత పటిష్టంగా ఉందో చెప్పేటందుకు 2024 ఎన్నికలు ఉదాహరణ అని, రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పాలనలో అభివృద్ధిలో పరుగులు పెడుతుందని తెలియజేశారు. అనంతరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ తమ సినీ , రాజకీయ ప్రస్థానంలో ప్రవేశపెట్టిన సంస్కరణల గూర్చి వారి సందేశం ఇచ్చారు. అభిమానుల కోసం భారీగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు




మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, యూనిట్ ఇన్చార్జులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రాంబ్రహ్మం, కందిమల్ల గంగారావు, సిద్దా సుధాకర్ , సూరంపల్లి హనుమంతరావు, గొల్లపూడి రమాదేవి కోటేశ్వరరావు, గంగుల శివ పార్వతి, తోపూరి సుజాత,అవనిగడ్డ శేషయ్య, గోగినేని శ్రీను, రఫి , హిదు, యడ్లపల్లి సురేష్, ఉన్నం మురళి, అశోక్, జాకీర్, భిక్షాల్, గొల్లపూడి శ్రీనివాసరావు,మండల సెక్రెటరీ కొండలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## పల్లకి సేవలో పాల్గొన్న వాసవి మాలధారులు

**(షణ్ముఖ వెలుగు, బద్వేలు, జనవరి 18)**




పట్టణంలోని అమ్మవారి శాలలో ఆదివారం వాసవి మాత అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం మౌని అమావాస్యను పురస్కరించుకుని ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. ఈ మేరకు కార్యక్రమంలో పాల్గొన్న వాసవి మాత మాలదారులు ఎంతో భక్తి




శ్రద్ధలతో అమ్మవారి పల్లకి సేవలో పాల్గొని జై వాసవాంబ, జై జై వాసవాంబ అంటూ చేసిన శరణు ఘోషతో అమ్మవారి శాల ప్రాంగణమంతా మార్మోగింది.అలాగే మాలధారులు సోమవారం తమ దీక్షను పెనుగొండ అమ్మవారి వద్ద విరమిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ప్రత్యేకత ను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గురు వాసవి చందు, గూడూరు ఓబయ్య, తులసి సుబ్రహ్మణ్యం, మాకం సుధాకర్, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, యడ్లపల్లి సాయికిరణ్, గోనుగుంట్ల అఖిల్, మాలపాటి శివ, గుబ్బ సాయి,మాలపాటి తనుజ్, మాలపాటి హరీష్, తిరువీధి మురళి, చింతకుంట ధనమ్మ, తులసి వరలక్ష్మి, తులసి సుభాషిని, గూడూరు సులోచన, సుబ్బరత్నమ్మ, తులసి రాధిక, బిగ్గమల్ల సుభాషిని, దేవతీ దస్తగిరమ్మ, మాలపాటి స్రవంతి పలువురు వాసవులు పాల్గొన్నారు.



## టీడీపీ పై బురద చల్లొద్దు

ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రభుత్వ సొమ్ముతో నిర్మించాల్సిన గత్యంతరం లేదు
కార్యకర్తల సొమ్ముతోని నిర్మిస్తాం
ఎన్టీఆర్ పేరును రాజకీయం చేయాలని చూస్తే,చూస్తూ ఊరుకోం
రాష్ట్ర మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్

**కిలో రెండు రూపాయల బియ్యం పథకం ఎన్టీఆర్ ఘనత**
**సినీ, రాజకీయ రంగంలో తిరుగులేని స్థాయి**
**జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు**
**అన్ని ప్రాంతాలలో అన్నదానాలు, రక్త దానాలు, పలు సేవా కార్యక్రమాలు**
**ఒంగోలులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన**
**మంత్రులు ఆనం, డోల, ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 18)**
యుగపురుషుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో, మండల కేంద్రాలలో, గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్లో ఆధునికరించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రుల చేతుల మీదగా ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందుగా అద్దంకి బస్టాండ్ సెంటర్లోని మాజీ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి దామచర్ల ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే పొనుగుపాటి కోటేశ్వరరావు విగ్రహాలు కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం (తరువాయి 5లో...)

# మొక్కుబడిగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ప్రతిపక్షంలో కళకళ....అధికారంలో వెల వెల...!**
**పార్టీలో యువతను దూరం పెడుతున్న వైనం**
**ఏ కార్యక్రమాలకు ఆహ్వానాలు కరువు**
**గడిచిన ఎన్నికల్లో యువత కీలకంగా పని చేసిన పరిస్థితి**
**నేడు ఆ యువతకు కనీస సమాచారం కరువు**
**కనుమ పండుగ రోజున కూడా నచ్చిన యువతకే పిలుపు**
**ఆవేదన వ్యక్తం చేస్తున్న యువత**
**కందుల కుటుంబానికి యువతను దూరం చేసే ప్రయత్నం**

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 18)**
ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు పొదిలిలో మొక్కుబడిగా నిర్వహించారనేది అక్షర సత్యం. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు వందల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత





హాజరై ఘనంగా వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహించేవారు. కానీ అధికారం చేపట్టిన 19 నెలలు తిరగకుండానే పార్టీని స్థాపించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకను ఏదో చేయాలి....చేయకపోతే పార్టీ ఏమైనా అనుకుంటుందేమో అనే రీతిలో కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మమ అనిపించారు. అదే ప్రతి పక్షంలో ఉన్న సమయంలో పెద్ద ఎత్తున భోజనాలు ఏర్పాటు చేయడమే కాక పొదిలి పట్టణంలో ఉన్న అన్ని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేయడం, ఎవరికి వారు ప్రత్యేకంగా పలు కార్యక్రమాలు నిర్వహించే వారు. కాని నేడు ఆ పరిస్థితి లేదనేది స్పష్టంగా తెలుస్తుంది. ముఖ్యంగా గత ఎన్నికల్లో కందుల నారాయణరెడ్డి గెలుపులో కీలకంగా వ్యవహరించింది యువత. కాని నేడు అధికారం వచ్చిన నాటి నుంచి యువతను పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పవచ్చు. ప్రతి విషయం ఎమ్మెల్యే నేరుగా ఎవరికి కార్యక్రమాల విషయం పై సమాచారం ఇవ్వరు. ఎవరో ఒకరిద్దరు సీనియర్లకు ఆ పని అప్పగిస్తారని తెలియంది కాదు. కానీ ఇక్కడ సీనియర్లు ఎవరు కూడా యువతను దగ్గరకు తీసుకునే పరిస్థితి లేదు. బాధ్యతలు తీసుకున్న వారు వారికి నచ్చిన వారిని మాత్రమే కార్యక్రమాలకు పిలుస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పట్టణంలో ఏ కార్యక్రమం నిర్వహించినా ప్రతి పక్షంలో యువత భారీ ఎత్తున హాజరయ్యేది. కాని అధికారం చేపట్టిన తర్వాతా టీడీపీ చేపడుతున్న చాలా కార్యక్రమాల్లో యువత దూరంగా ఉంటుందని ఆ పార్టీ నేతలు వాట్సప్ గ్రూపుల్లో పెడుతున్న ఫొటోలను చూస్తే తెలుస్తుంది. ఈ సీనియర్లు కూడా ఒకప్పటి యువత అని మర్చిపోయి ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అయితే సీనియర్లను యువత బాహాటంగా ఏమీ అనలేకపోయినా ఆ ప్రభావం రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల్లో స్పష్టంగా తెలియడం ఖాయమనిపిస్తుంది. మొన్నటికి మొన్న కనుమ పండుగ రోజున మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తొలి సారిగా నియోజకవర్గం మొత్తంగా ముఖ్యమైన నాయకులను కుటంబ సమేతంగా ఆహ్వానం పంపించారు. ప్రతి మండలంలో కొంత మందికి ఆ బాద్యతలు అప్పగించారు. అయితే ఇక్కడే యువత భారీగా అవమానపడ్డారు. బాధ్యతలు తీసుకున్న (తరువాయి 4లో...)

# వెలుగులో చీకటి దందా

**బ్యాంకు రుణం మంజూరు చేయాలంటే చేయి తడపాల్సిందే**
**రుణం మంజూరు కోసం పొదుపు మహిళల నుంచి అక్రమ వసూలు**
**రుణాల కోసం అధికారుల చుట్టూ మహిళల ప్రదక్షిణలు**
**అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉన్నాయంటున్న ఏపిఎం**




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 18)**
ప్రభుత్వం ప్రతి మహిళను ఆర్థిక శక్తిగా చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుంది.. అయితే కొందరు అధికారుల తీరుతో సదరు లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. పొదుపు మహిళలను లక్షాధికారి చెయ్యాలనే సంగతి పక్కన పెడితే అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ వారిని ఇంకా వెనక్కి నెడుతున్నారు. ప్రభుత్వ సూచనల మేరకు సకాలంలో రుణాలు అందజేసి మహిళల ఆర్థిక ఉన్నతికి చేయూత ఇవ్వాల్సిన అధికారులే లంచాలతో మోకాలు అడ్డుతున్నారు. పొదుపు మహిళలకు బ్యాంకు రుణం మంజూరు కోసం అధికారులు, బ్యాంకుల చుట్టూ రోజుల తరబడి మహిళలు తిరుగుతున్నారు. మహిళలకు మహిళలే శత్రువులు అనేందుకు ఈ ఘటన నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.....

వివరాల్లోకి వెళితే పెద్దారవీడు మండలం డిఆర్డిఏ వెలుగులో 1020 గ్రూపులు ఉన్నాయి. పెద్దారవీడు మండలంలోని పొదుపు మహిళలకు బ్యాంకు రుణం ఇవ్వాలంటే డిఆర్డిఏ అధికారితో పాటు, సీసీలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రుణం మంజూరు చేయాలంటే పొదుపు సంఘం సభ్యురాలి నుంచి రూ.1000 నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తున్నారు. లంచం ఇవ్వనిదే బ్యాంకు రుణం మంజూరు (తరువాయి 4లో...)

# కూటమి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసింది

**శవ రాజకీయాలకు తెర తీస్తున్నారు**
**రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నారు**
**రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)**
కూటమి ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలి శవరాజకీయాలు చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజియన్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. ఒంగోలు వైసీపీ జిల్లా కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశాలు ఆదివారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన కూటమి (తరువాయి 5లో...)

# శ్రీ కుసుమహరనాధ 81వ ఆనంద మేళోత్సావాల్లో పాల్గొన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**- భక్తులను ఆకట్టుకున్న లీలా కళ్యాణం - వేలాదిగా తరలి వచ్చిన భక్తజనం**



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 18)**
శ్రీ కుసుమహరనాధ 81వ ఆనంద మేళోత్సవాలు పొదిలి పట్టణంలోని శ్రీ మంజునాథ ఎసి ఫంక్షన్ హాలు నందు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజు ఆదివారం ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరై స్వామి, అమ్మ వార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాల తరువాత పొదిలి పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున కుసుమహరనాథ ఆనంద మేళోత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషలాతో విలసిల్లాలని ఆ స్వామి వారిని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి కృపాకటాక్షాలు ప్రజలందరికీ అందేలా ఆ స్వామి వారు దీవెనలు అందించేలా (తరువాయి 4లో...)






# శ్రీ కుసుమహరనాథ 81వ ఆనంద మేళోత్సావాల్లో పాల్గొన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పూజా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన గునుపూడి మధుసూదన్‌రావు, గునుపూడి భాస్కర్, గునుపూడి చెంచు సుబ్బారావు కుటుంబ సభ్యులు, శ్రీ కుసుమహరనాథ భక్త బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవులూరి యలమంద, సామంతపూడి నాగేశ్వరరావు, షేక్ రసూల్ మహమ్మద్, వరికుంట్ల అనిల్ (పండు), యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఒగ్గు వెంకట్రామయ్య, షేక్ జిలాని, ముని శ్రీనివాసులు, సోమయ్య, బ్రహ్మారెడ్డి, వైబి శేషగిరిరావు, పేర్ల శ్రీనివాసరావు (భవాని), మంచిగంటి వెంకట సుబ్బారావు, ఓబులశెట్టి హరగోపాల్, శ్రీ కుసుమహరనాథ ప్రచార సంస్థ అద్యక్షులు తోట కరంచంద్, కార్యదర్శి శ్రీధర్ల ఈశ్వర్ కుమార్, ఉపాధ్యక్షులు సదే రామకృష్ణారెడ్డి, రెండు తెలుగు రాష్ట్రాల్లోని కుసుమహరనాథ భక్త బృందం, శ్రీ కుసుమహరనాథ ప్రచార సంస్థ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

**భక్తులను ఆకట్టుకున్న లీలా కళ్యాణం**

శ్రీ కుసుమహరనాథ 81వ ఆనంద మేళోత్సవాల్లో భాగంగా రెండో రోజు అయిన ఆదివారం ఉదయం స్వామి, అమ్మ వార్లకు లీలా కళ్యాణం ఉభయదాతల చేతుల మీదుగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. తొలుత ఉభయదాతలు తీసుకువచ్చిన విగ్రహాలకు పూజారి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా వేదిక పైకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహాలకు స్వాగతం పలికారు. అనంతరం లీలా కళ్యాణం సుమారు 2 గంటల పాటు సాగింది. ఈ కళ్యాణం తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. కళ్యాణం అనంతరం ఉత్సవాలకు సహాయ, సహకారాలు అందించిన భక్తులకు, ఉభయ దాతలకు, సుమారు 60 సంవత్సరాలుగా స్వామి వార్లకు సేవలందిస్తున్న భక్తులకు కళ్యాణం లడ్డులను






























## మొక్కుబడిగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

సదరు నాయకులు వారికి నచ్చిన వారిని మాత్రమే ఆ ఆత్మీయ కలయికకు పిలిచారు. మిగిలిన వారిని కానీ పార్టీ కోసం ఎన్నికల సమయంలో పని చేసిన వారిని కనీసం మాటవరసకైనా పిలవలేదు. అయితే ఈ విషయం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి కి తెలియకుండానే జరిగిందనేది యువత వాదిస్తుంది. పొదిలి పట్టణానికి చెందిన ఓ యువ కార్యకర్త వెలుగు ప్రతినిధితో మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిన్న కనుమ పండుగ రోజున ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నిర్వహించిన ఆత్మీయ కలియిక వరకు తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. పార్టీ తరుపున పట్టణం, మండలంలో జరుగుతున్న ఏ కార్యక్రమాలకు తమకు కనీస పిలుపు లేదన్నారు. ఇప్పటికైనా గత ఎన్నికల్లో కష్టపడి పని చేసిన యువత విషయంలో జరుగుతున్న పరిస్థితులను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి స్వయంగా పరిశీలించి చక్కదిద్దకపోతే రాబోయే రోజుల్లో యువత పార్టీకి కొంత దూరంగా ఉండడం ఖాయంగా కనిపిస్తోందని సదరు కార్యకర్త తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. మరి యువత చేజారిపోకుండా నియోజకవర్గ నేత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఏ విధమైన చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే మరి...!

## వెలుగులో చీకటి దంద

చేయడం లేదని పొదుపు మహిళలు ఆరోపిస్తున్నారు. బ్యాంకు దరఖాస్తుతో పాటు వెలుగు అధికారులు ఇచ్చే ఎన్సీపీ పత్రం కూడా ఇవ్వడం లేదని మహిళలు ఆరోపిస్తున్నారు.

**వెలుగుల మాటున చీకట్లో దందా**

పెద్దారవీడు మండలంలో ఉన్న ప్రతి పొదుపు సంఘం కొత్తగా తీసుకున్న బ్యాంకు రుణం సభ్యురాలు రూ.1000 నుంచి రూ.1500 మామూళ్ళు ఇస్తేనే రుణం మంజూరు చేస్తామని అధికారులు తేల్చి చెప్తున్నారు. ఇంత మొత్తంలో ఇవ్వలేమని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు తీసుకున్న సమయంలో రసీదు కూడా ఇవ్వడం లేదని, ఎందు కోసం వసూలు చేస్తున్నారో కూడా అధికారులు చెప్పటం లేదని పొదుపు మహిళలు వాపోతున్నారు. మండలంలోని గుండంచర్ల, కలనూతల, సుంకేసుల, పుచ్చకాయలపల్లి, కే కొత్తపల్లి, పెద్దారవీడు, మద్దలకట్ట, తంగిరాలపల్లి, గొబ్బూరు, తోకపల్లి, దేవరాజుగట్టు, రాజంపల్లి, సానికవరం, ఏనుగులదిన్నెపాడు గ్రామాల నుంచి పొదుపు మహిళా సభ్యురాలు అక్రమ వసూళ్లకు అధికారులు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. గుండంచర్ల గ్రామంలో మండల సమైక్య (సిఎఫ్ఐ)లోన్ మంజూరు చేయించి గ్రూప్ సభ్యులకు తెలియకుండా గ్రూప్ లీడర్లకు మండల సమైక్య లోన్ ఇప్పించింది. గ్రూప్ సభ్యులకు తెలియకుండా వారి సంతకాలు వీరే చేసి ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.3,000 అక్రమ వసూళ్ళకు పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం. లంచం ఇవ్వకుంటే బ్యాంకు రుణం ఇవ్వడం లేదని పొదుపు అధికారులు చెప్పడం విశేషం. వాస్తవానికి బ్యాంకు అధికారులు ఎక్కడా కూడా మామూళ్ళు ఇస్తేనే రుణాలు ఇస్తామని చెప్పిన దాఖలాలు లేవు. బ్యాంకు అధికారుల పేరు చెప్పి వెలుగు అధికారులు అక్రమ వసూళ్ళకు తెరలేపారనే చర్చ సాగుతోంది. ఈ చీకటి దందా గత కొన్ని సంవత్సరాల నుంచి జరుగుతుందని మహిళలు చెబుతున్నారు.

ఏపీఎం వారానికి రెండు రోజులు మాత్రమే ఆఫీసుకు వస్తుందని ప్రజలంటున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే నా ఇష్టం అధికార పార్టీ నాయకులు అండదండలు తనకు పుష్కలంగా ఉన్నాయని చెప్పడం మరో విశేషం.... స్థానికవరం గ్రామంలో ఇటీవల పొదుపు మహిళల దగ్గర నుంచి ఒక్కో గ్రూపుకు రూ.8000 నుంచి రూ.10,000 వసూలు చేసినట్టు సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పొదుపు మహిళలకు సకాలంలో రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## టీడీపీ పై బురద చల్లొద్దు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 18)**

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ప్రజా హృదయ విజేత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ప్రభుత్వ సొమ్ముతో నిర్మించాల్సిన గత్యంతరం మాకు లేదని, కార్యకర్తలు తలా ఒక్కొక్క రూపాయి వేసుకున్న గొప్పగా నిర్మించగలమని, కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తే చూస్తూ ఊరుకోమని, ఎన్టీఆర్ పేరును రాజకీయం చేయవద్దని రాష్ట్ర దేవాదాయ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి వైసిపిని హెచ్చరించారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఒంగోలు విచ్చేసిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట విషయంలో వైసిపి నాయకులు నోటికి వచ్చినట్లు అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రభుత్వ సొమ్ముతో నిర్మించాల్సిన పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ లేదన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. కార్యకర్తలు తలుచుకొని తలా ఒక రూపాయి ఇచ్చినా ఎన్టీఆర్ విగ్రహాన్ని అద్భుతంగా ఏర్పాటు చేయగలమన్నారు. కూటమి ప్రభుత్వం పై వైసిపి నాయకులు బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని వైసీపీ నేతలకు ఆయన హితవు పలికారు.

# యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్




















టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆనం నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఒక్కడుగా నిలబడ్డారన్నారు. ఒకటో స్థానంలోనే నిలిచారన్నారు. ఆయన తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారు అన్నారు. ఆయన ప్రచారంలో గ్రామాలు తిరుగుతుంటే నాటి ప్రభుత్వం అతిథి గృహాలు కూడా ఇవ్వలేదన్నారు. కార్యకర్తల ఇళ్ళు అతిథి గృహాలుగా మార్చుకొని, కొడుకు హరికృష్ణ ని చైతన్య రథానికి రథసారధిగా నిలుపుకొని, చెట్ల కింద స్నానాలు చేస్తూ, భోజనాలు చేస్తూ, తన రాజకీయ ప్రస్తానానికి చెట్ల కిందే శ్రీకారం చుట్టి, కేవలం 9 నెలల వ్యవధిలోనే అధికారంలో కూర్చున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఆయన ప్రభావంతోనే ఎంతోమంది యువత నాడు రాజకీయ రంగం చేశారన్నారు. వారిలో నేను కూడా ఒకటినై ఆయనతో పాటే శాసనసభలోకి అడుగుపెట్టి, మంత్రిగా పని చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన అనేక పథకాలు నేడు అమల లో ఉండటం గర్వంగా ఉందన్నారు. తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ఉచిత అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడన్నారు. నేడు కొన్ని వందల కోట్లు విరాళాలు ఇచ్చేందుకు భక్తులు సిద్ధమయ్యారంటే అది ఎన్టీఆర్ గారి స్ఫూర్తి అని అభివందించారు. నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు, ఎన్టీఆర్ చూపిన బాటలోనే నడుస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో పని చేస్తున్నారన్నారు. డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలోనే తాను మంత్రివర్గంలో పనిచేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 42 సంవత్సరాల క్రితమే పేదవాడి కడుపు నింపేందుకు కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. వృద్ధులకు పింఛన్, పక్కా గృహాల నిర్మాణం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు వంటి అనేక పథకాలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ కీర్తి వెలుగొందుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ సినీరంగంలో, రాజకీయరంగంలో తిరుగులేని నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన నటించిన సినిమాలలో సమాజానికి అవసరమైన మెసేజ్ ఉండేది అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు అన్నారు. కిలో రెండు రూపాయలు బియ్యం, మహిళలకు సమాన ఆస్తి హక్కు, పింఛన్ పథకం, పక్కా గృహాలు, మండల వ్యవస్థ, టీటీడీలో ఉచిత అన్నదానం, మద్యపాన నిషేధం వంటి అనేక అద్భుత పథకాలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ బాటలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు అధికారంలోకి వచ్చిన 19 నెలల వ్యవధిలోని సూపర్ సిక్స్ పథకాలను అమలులోకి తెచ్చారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతో పాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా తెలుగు యువత అయ్యప్ప ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్‌కు ఇష్టమైన ఆహార పదార్థాలతో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, టిడిపి ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులు వినుకొండ సుబ్రమణ్యం, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, టిడిపి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొటారి నాగేశ్వరరావు, బండారు మదన్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, వైవి సుబ్బారావు, మంత్రి శ్రీనివాసరావు, మండవ మురళీకృష్ణ, గోగినేని రామారావు, గడ్డం ఆదినారాయణ, పాలపర్తి లక్ష్మీనారాయణ, పాలూరి వెంకటేశ్వర రెడ్డి, పప్పు శ్రీనివాసరావు, మహిళ నాయకురాళ్లు ఆర్ల వెంకటరత్నం, బీరం అరుణరెడ్డి, బోను దుర్గ, నాలం నర్సమ్మ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగంజాం జెడ్పీ హైస్కూలులో ఎన్‌సిసి సీ సర్టిఫికెట్ పరీక్ష






(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 18)

మండలంలోని చిన్నగంజాం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 23 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి చీరాల ఆధ్వర్యంలో జరిగిన ఎన్సిసి ఏ సర్టిఫికెట్ పరీక్షకు చిన్నగంజాం, పందిళ్ళ పల్లె,వాడరేవు,పేర్నమేట్ట,వేటపాలెం నుండి 199మంది హాజరైయ్యనట్లు కమాడింగ్ ఆఫీసర్ కల్నల్ గోపాల్ త్రిపాఠి తెలిపారు.ఇ సందర్భంగా కమాడింగ్ ఆఫీసర్ కల్నల్ గోపాల్ త్రిపాఠి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలని, క్రమశిక్షణ వారి దైయనేందిక జీవితంలో భాగం కావాలని అంకాక్షించారు. ఎన్సిసి ఏ సర్టిఫికెట్ వలన విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు టి వెంకటేశ్వర్లు, సిహెచ్ సుబ్బారావు, ఆర్మీ అధికారులు సుబేదార్ అవతార్ సింగ్,సుబేదార్ బల్వాల్ సింగ్, కేర్ టేకర్ సల్మన్ రాజ్, సుమన్, రత్న కుమార్, మాజీ ఎఎన్ఓ ఎస్ నరసింహరావు పాల్గొన్నారు.

## తరగని కీర్తి నిత్య స్ఫూర్తి నందమూరి తారక రామారావు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 18)

దివంగిత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగని కీర్తి నిత్య స్ఫూర్తి నందమూరి తారక రామారావు అన్నారు. కథానాయకుడిగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. మహా నాయకుడుగా, అభివృద్ధి, సంక్షేమాలకు అధ్యుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఎత్తిన తెలుగుజాతి ఆత్మగౌరవ పతాకం గర్వంగా రెపరెపలాడుతూనే ఉంటుందన్నారు. విశ్వ ఖ్యాతి పొందుతూనే ఉంటుందన్నారు. ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడని, పేదల గుండెచప్పుడు విన్న నాయకుడు, ప్రజలకు అండగా నిలిచిన యోధుడు ఎన్టీఆర్ అన్నారు. ప్రజల సేవే లక్ష్యంగా అవినీతి కరెన్సీకి దూరంగా జీవితాన్ని అంకితం చేసిన నాయకుడికి శతకోటి నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చేకూరు ఆంజనేయులు, తెలుగుదేశం మండల పార్టీ మాజీ అధ్యక్షులు షేక్ జిలాని , వడ్లమూడి లింగయ్య, పెద్దారవీడు మండల పార్టీ మాజీ అధ్యక్షులు వెన్న వెంకటరెడ్డి, త్రిపురాంతకం మండల మాజీ పార్టీ అధ్యక్షులు వుట్ల సీతారామయ్య, ఎర్రగొండపాలెం మండల నాయకులు నాగరాజు వెంకటేశ్వర్లు, మురారిపల్లి నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, మండల బీసీ నాయకులు మేకల బాదరయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీల పారిశ్రామిక రాయితీల విడుదల కై 20న మంగళగిరిలోని ఏపీఐసీ కార్యాలయం వద్ద ధర్నా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

ఎస్సీ, ఎస్టీల పారిశ్రామిక రాయితీల విడుదల కోసం ఈ నెల 20న మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక రాయితీల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ వి భక్తవత్సలం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీల పారిశ్రామిక రాయితీల కోసం పలు విధాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఏదో ఒక విధంగా మభ్యపెడుతూ వస్తుందని భక్తవత్సలం పేర్కొన్నారు. గత ఆగస్టు నుండి ఇప్పటివరకు మూడుసార్లు సచివాలయం ముట్టడి, మంగళగిరిలోని ఏపిఐఐసి కార్యాలయం వద్ద పలుదఫాలుగా ధర్నాలు, గత డిసెంబర్ 6 నుంచి 13వ తేదీ వరకు 8 రోజులు పాటు నిరసన దీక్షలు, అర్ధనగ్న ప్రదర్శనలు చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. గత నెల 13వ తేదీన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చలేకపోయినట్లు తెలిపారు. సంక్రాంతికి రాయితీలు ఇస్తామని మంత్రి భరత్ ఆర్భాటంగా ప్రకటించి మాట తప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సారి రాయితీలు విడుదల చేసేంతవరకు ఈ ధర్నా కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. రాయితీలు పొందవలసిన ప్రతి పారిశ్రామికవేత్త ఈ ధర్నాలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాక వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు నాయకులు కూడా ఈ ధర్నాకు సంఘీభావం తెలపాలని భక్తవత్సలం కోరారు.

## కూటమి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసింది





ప్రభుత్వం పైన పలు విమర్శలు చేశారు. 18 నెలల పాలనలో ప్రభుత్వం రూ.3లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు దోచుకునే పనిలో ఉన్నారన్న ఆయన రాష్ట్రంలో పరిపాలన ఉందా అని ప్రశ్నించారు. కోడి పందాలు, పేకాట తో రాష్ట్రాన్ని జూదం ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు అని మండి పడ్డారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, నియోజక వర్గాల సమన్వయకర్తలు చుండూరి రవిబాబు, దద్దాల నారాయణ, మాజీ ఎమ్మెల్యేలు కుందూరు నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు, పార్టీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు బొట్ల రామారావు, వై వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్

## ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించిన టిడిపి నేతలు

### లెజెండరీ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన చీఫ్ విప్ జీవి, ఎంపీ లావు









(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 18)

తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయిన మహానుభావుడు అన్న ఎన్టీఆర్ అని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నరసరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన సభకు వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తెలుగువారి ఆరాధ్య దైవం, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘసంస్కర్త అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ముందుగా టిడిపి నేతలు ఘన నివాళులర్పించారు. అనంతరం చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గూడు, దుస్తులు అనే మూడు అవసరాలు తీర్చడమే తన జీవితాశయంగా భావించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శికుడు ఎన్టీఆర్ అని, అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు కల్పించి సమితి వ్యవస్థను రద్దు చేస్తూ మండల వ్యవస్థతో పాలనా రంగాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చిన ప్రజా నాయకుడు అన్న ఎన్టీ రామారావు అని తెలిపారు. పక్కా పిల్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలవడమే కాక, రెండు రూపాయలు కిలో బియ్యం అందించి పేదల ఆకలి తీర్చిన ఘనత అన్నదాత అన్న ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. ఢిల్లీ పాలకుల చెంత బంది అయిన తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించి ప్రపంచం ముందు మేము తెలుగు వారమని తలెత్తుకుని తిరిగేలా చేసిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ ఈ లోకాన్ని విడిచి 30 సంవత్సరాలు అయినప్పటికీ, రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎన్టీఆర్ భౌతికంగా దూరమైన పేద ప్రజల గుండెల్లో నేటికీ చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. సమాజంలో ప్రజలందరికీ సామాజిక న్యాయం జరిగేందుకు ఆవిర్భవించిన పార్టీ టిడిపి అని వివరించారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు నాయుడు ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారని, ఆయన చూపిన మార్గంలో మనమందరం పయనించాలని కోరారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఒక అవకాశమని ప్రజలు వైసిపికి పట్టం కడితే ఐదేళ్ల పాలనలో కక్షలు, కార్పణ్యలు, దాడులు దోపిడీలు హత్యలతో దుర్మార్గపు పాలన సాగించారన్నారు. పల్నాడు జిల్లాను అరాచకాల కేరాఫ్ గా మార్చారని దియబట్టారు. నాసిరకం మద్యంతో 35 లక్షల మందిని ఆసుపత్రి పాలు చేసి 32 వేల మంది ప్రాణాలను బలి కొన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటూ సూపర్ సిక్స్- సూపర్ హిట్ చేశామన్నారు. వినుకొండ నియోజకవర్గం జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించి వినుకొండ పట్టణంలో 210 కోట్లతో పథకం పూర్తి చేసి శాశ్వతంగా త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. మొదట ఆర్టీసీ బస్టాండ్, శివయ్య స్తూపం వద్ద ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. గంగినేని ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఎన్టీఆర్ వర్ధంతి సభకు హాజరైన వేలాదిమంది ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్‌కు సత్కారం



(షణ్ముఖ వెలుగు, విజయవాడ, జనవరి 18)
విజయవాడ నగరంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించిన హైడ్రా కమిషనర్ ఆవుల రంగనాథ్‌కి రాష్ట్ర కాపు సంఘం నాయకులు, టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, ఓం సాయి వికాస్ స్కూల్ ప్రిన్సిపాల్ వై. చలమయ్యలు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

## శ్రీ కుసుమహారనాథ 81వ ఆనంద మేళోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 18)
పొదిలి పట్టణంలోని దర్శి రోడ్‌లో గల శ్రీ మంజునాథ ఎసి ఫంక్షన్ హాలు నందు శ్రీ కుసుమహారనాథ 81వ ఆనంద మేళోత్సవాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈ క్రమంలో రెండో రోజు ఆదివారం జరిగిన లీలా కళ్యాణ మహోత్సవం సందర్భంగా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం కమిటీ నిర్వాహకులు అన్నా రాంబాబును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వహకులు గునుపూడి మధుసూదన్‌రావు, బాలయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులును సత్కరించిన ఎమ్మెల్యేలు







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 18)
మార్కాపురం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పులి శ్రీనివాసులును ఆదివారం జిల్లా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రమైన మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబులు పాల్గొన్నారు. అనంతరం ఆయనతో జిల్లా అభివృద్ధి కి చేపట్టాల్సిన పలు విషయాలపై చర్చించారు. తొలుత మార్కాపురంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేలు భేటి అయ్యారు. ఈ భేటీలో యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి కందుల వసంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం, పార్టీ నేతలు
వేలాదిగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు, అభిమానులు
300 మందికి పైగా రక్తదానం
స్వయంగా రక్తదానం చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు
వెంగమాంబ కళ్యాణ మండపంలో భారీ అన్నదానం













(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 18)
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతిని కందుకూరు పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నేతలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా వెంగమాంబ కళ్యాణ మండపం చేరుకొని, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే శివరాం కలిసి ప్రారంభించారు. అనంతరం వర్ధంతి సభ జరిగింది. పట్టణంతోపాటు అన్ని మండలాల నుంచి వేల సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తరలివచ్చి అన్నగారిని స్మరించుకుంటూ జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి మీూా ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం సహా నేత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఏడాదిలో మరణించిన పార్టీ నేతలు కార్యకర్తలకు సంతాపం తెలిపారు. తరువాత సర్వమత ప్రార్థనలు జరిగాయి. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల గౌరవాన్ని నిలబెట్టి, వారి గుండెల్లో శాశ్వత ముద్ర వేసుకున్న ఒకే ఒక నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన అమలు చేసిన పథకాలన్నీ పేదలు, బడుగు బలహీనవర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పారు. మండల కార్యాలయాలు, బస్ స్టేషన్ల నిర్మాణం, మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం లాంటి కార్యక్రమాలకు బీజం వేసింది ఎన్టీఆర్ అన్నారు. వృద్ధుల కోసం 30 రూపాయలతో పెన్షన్ పథకాన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే, చంద్రబాబు నాయుడు నేడు దాన్ని 4 వేలకు తీసుకువెళ్లారని ఎమ్మెల్యే చెప్పారు. ఎన్టీఆర్ ఆశలు, ఆశయాలను చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ బలంగా ఉండేలా కృషి చేస్తున్నానని, గత ఎన్నికల్లో తన వెంట నడిచిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కళ్ళముందు కనిపిస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగబోతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ ఎన్టీఆర్ మహోన్నత వ్యక్తి అని, తెలుగు ప్రజలు ఆయన ఎప్పటికీ మరిచిపోరని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పింఛన్లను తొలగించారని, వారందరికీ న్యాయం జరిగేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావును కోరారు. 2029 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మళ్లీ నాగేశ్వరరావు గెలవడం ఖాయమన్నారు.

### 300 మందికి పైగా రక్తదానం

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వెంగమాంబ కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా, 300 మందికి పైగా రక్తదానం చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ప్రధానంగా యువత, మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తం ఇచ్చారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారందరినీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు పలకరించి అభినందించారు. రక్త దాతలకు సర్టిఫికెట్లు అందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆవిష్కరించారు. శిబిరంలో సేవలందించిన తెలుగు నాడు పారామెడికల్ సిబ్బంది, తెలుగు యువతను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

### భారీ అన్నదానం

ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేలాదిమందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాచగర్ల సుబ్బారావు పూరిమెట్ల గురునాథం, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, నార్నె రోశయ్య నెల్లూరు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్లమెంట్ కమిటీ సభ్యులు చదలవాడ కొండయ్య, మద్దసాని మహేంద్ర షేక్ రూబీ, దార్ల యలమందమ్మ, రాష్ట్ర నాయకులు షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, గొట్టిపాటి హరికృష్ణ, కూనం నరేంద్ర నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను, పొడపాటి మహేష్, మోదడుగు వెంకటేశ్వర్లు రెబ్బవరపు మాల్యాద్రి పూరిమెట్ల మాల్యాద్రి, షేక్ మున్నా, తెలుగు నాడు పారా మెడికల్ సిబ్బంది పొన్నగంటి వెంకటరావు లక్ష్మీ రాజ్యం, దూదిపల్లి అఖిల మరియు నియోజకవర్గంలోని పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు











(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 18)
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రుల ఆరాధ్య దైవం, కారణజన్ముడు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిస్తామని కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాను అన్నగారి ఆశయాల కట్టుబడి అందరం కలిసి అభివృద్ధి పదంలో నడిపిస్తామని అన్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని స్వయంగా వడ్డించారు. అనంతరం మార్కాపురం జిల్లా ఆసుపత్రిలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పి ఇబ్రహీం ఖాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మార్కాపురం నీటి సంఘం చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు పిహెచ్ ఖాన్, సయ్యద్ వలి, తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ, కనిగిరి బాల వెంకటరమణ, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధికారంలో తీసుకురావటానికి కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుంది

యాగంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 18)
రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ గా నియమితులైన మేకల దాసుని తన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత వైసిపి పార్టీ అరాచకాలు భరించలేక ఆత్మకూరు గ్రామం నుంచి మరియు జంగమేశ్వర పాడు గ్రామం నుంచి చాలా కుటుంబాలు వేరేచోట కెళ్ళి తలదాచుకున్నారన్నారు. ఆ పరిస్థితులలో కూడా తెలుగుదేశం పార్టీ కుటుంబాలను మేకల దాసు నారా చంద్రబాబు నాయుడు దగ్గరికి తీసుకెళ్లి ఆ కుటుంబాలకి ఎంతో అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమం శ్రీకారం చేపట్టిన మేకల దాసు ముందుండి కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేస్తారని, తన మాటల తోటి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు బలం చేకూరుస్తారని తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ శ్రేణులకు కూడా మేకల దాసు అంటే ఎంతో నమ్మకం, గౌరవమన్నారు. 21వ తేదీన విజయవాడలో తన ప్రమాణ స్వీకారానికి భారీగా పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. మేకల దాసు కి ఎస్సీ కమిషన్ మెంబర్‌గా అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిక్క కొండలు, దుర్గాకుల ప్రసాద్‌రావు, బొట్టు కోటేశ్వరరావు, బ్రహ్మయ్య, నారయ్య, పిన్నంశెట్టి కృష్ణ, తదుపర నాయకులు పాల్గొన్నారు.

# బాలవిహార్ శిక్షణా తరగతుల నిర్వహణ అభినందనీయం

## ప్రముఖ విద్యావేత్త ఇప్పగుంట మల్లికార్జునరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)
శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో చిన్మయ మిషన్ తోడ్పాటుతో శ్రీగిరి దేవస్థానం గోశాల భవన్‌లో ప్రతి ఆదివారం పాఠశాలల విద్యార్థులకు బాలవిహార్ శిక్షణా తరగతులను నిర్వహిస్తుండడం అభినందనీయమని ప్రముఖ విద్యావేత్త విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఇప్పగుంట మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఆదివారం శ్రీ గిరి గోశాల భవనంలో పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న శ్రీగిరి బాల విహార్ శిక్షణా తరగతులను మల్లికార్జునరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతుల ద్వారా విద్యార్థులలో దేశభక్తి నాయకత్వ లక్షణాలు ఆధ్యాత్మిక నైతిక విలువలను పెంపొందించేలా చిన్మయ మిషన్ తోడ్పాటుతో శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ధార్మిక ఆధ్యాత్మిక సంస్థలు అమెరికాలో అక్కడి విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ప్రత్యక్షంగా పరిశీలించి ఒంగోలులో కూడా పాఠశాలల విద్యార్థులకు బాలవిహార్ శిక్షణా తరగతులను ఉచితంగా నిర్వహించేలా చర్యలు చేపట్టిన శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి. శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస్ చరణ రాజీవ్. ధర్మకర్తల మండలి ప్రతినిధులు అభినందనీయులని మల్లికార్జునరావు పేర్కొన్నారు. శ్రీ గిరి దేవస్థానం నిర్వహిస్తున్న శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులలో పాల్గొంటున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాత శ్రీ గిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకటరమణరావు ఆశయాలను ఆదర్శాలను ఆచరణలో సాధించేందుకు కృషి చేస్తున్న దేవస్థానం, ధర్మకర్తల మండలి నిర్వాహకులను బాలవిహార్ శిక్షణ తరగతులలో పాల్గొంటున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను మల్లికార్జునరావు అభినందించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుండి ఆధ్యాత్మిక విలువలను నైతిక విలువలను నేర్పించడం ద్వారా వారు పరోపకార గుణ సంపన్నులుగా మారుతారని వారిలో దేశభక్తి తల్లిదండ్రులను పెద్దలను గురువులను గౌరవించాలనే దృష్టి పెంపొందుతుందని వెల్లడించారు. విద్యార్థులకు హనుమాన్ చాలీసా తో పాటు భగవద్గీత శ్లోకాలు రామాయణం మహాభారతం భాగవతం వంటి గ్రంథాలలోని నీతి సంబంధమైన విషయాలు నైతిక విలువలు వంటి వాటిని శ్రీగిరి బాలవిహార్ శిక్షణ తరగతుల ద్వారా నేర్పించడం జరుగుతుందని తెలిపారు. బాలవిహార్ శిక్షణా తరగతులను నిర్వహించడంలో తోడ్పాటును అందజేస్తున్న చిన్మయ మిషన్ నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య మాట్లాడుతూ శిక్షణ తరగతుల ద్వారా విద్యార్థులలో దేశభక్తి నాయకత్వం లక్షణాలు ఉత్తమ సంస్కార భావాలు వృద్ధి చెందుతాయని వ్యక్తిత్వ వికాసం కలిగిన వారిగా విద్యార్థులు రూపొందుతారని తెలిపారు. శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్మయ మిషన్ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మార్చి 1వ తేదీ ఆదివారం శ్రీగిరి గోక్షేత్రంలో బాల బాలికలతో అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ప్రకటించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా యుగ పురుషుడి 30వ వర్ధంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 18)
విశ్వవిఖ్యాతనటసార్వభౌముడు, పద్మభూషణ అవార్డు గ్రహీత, సినీరంగంలో హాలీవుడ్ చరిత్రలో సూపర్ స్టార్ బిరుదాంకితుడు, దర్శకుడు, నిర్మాత, కళాకారుడుగా కళాపోషకుడు, భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాలకు యుగపురుషుడైన స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు టిడిపి నాయకులు మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక బస్టాండ్ కేంద్రంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉడుముల చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, హాస్పిటల్ స్టాఫ్నర్స్, విజయ, ఫార్మసిస్ట్, రవి కిరణ్, వి జాన్, కె కాశీశ్వరరెడ్డిలు సంయుక్తంగా కలిసి మాట్లాడుతూ కృష్ణాజిల్లా, పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామానికి చెందిన వెంకట రావమ్మ, లక్ష్మయ్య పుణ్య దంపతులకు 1923 మే 28 తేదీన జన్మించారన్నారు. ఈయన ప్రాథమిక విద్య అంతా వారి స్వగ్రామంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించి అనంతరం పై చదువుల కొరకు విజయవాడలోని ఎస్సార్ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. డిగ్రీ గుంటూరులోని ఏసి కాలేజీలో పూర్తి చేశారన్నారు. అనంతరం తనకుతానే సాటిలేని అగ్రనటుడిగా నిలిచారన్నారు. తర్వాత 1983 జనవరిలో వచ్చిన సాధారణ ఎన్నికల్లో సుడిగాలి పర్యటన చేసి కేవలం 9 నెలల్లోనే అత్యధిక సీట్లు సాధించి ముఖ్యమంత్రి పదవిని అలంకరించారన్నారు. ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల హృదయాలలో చిర స్థాయిగా, యుగ పురుషుడిగా నిలిచిపోయాడన్నారు. తెలుగు రాష్ట్రాల ఆత్మ గౌరవాన్ని, తెలుగుజాతి గొప్పదనాన్ని దేశ నలుమూలల చాటి తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. అనంతరం గుండెపోటుతో1996 జనవరి18వ తేదీన మరణించడం జరిగిందన్నారు. దీంతో యావత్ తెలుగు ప్రజలందరూ ఈయన వర్ధంతి వేడుకలను కనుల విందుగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం హాస్పిటల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, రాష్ట్ర కమ్మ సామాజిక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చనూతల గోపీనాథ్ చౌదరి, మాజీ జెడ్పిటిసి రావి భాషాపతిరెడ్డి, మండల మాజీ సొసైటీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి వెలుగొండారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పులివేముల యేసుదాసు, నాగ తిరుపతయ్య, కందుల చిట్టిబాబు, నంబుల లక్ష్మయ్య, గుర్రపుసాల నరసింహారావు, గోసు వెంకటేశ్వర్లు, నాగ తిరుపతయ్య, ఆర్ గురువయ్య, ఈర్ల వెంకటయ్య, కె శ్రీనివాసులు, గౌతమ సుబ్బయ్య, ఈర్ల శ్రీనివాసులు, మేకల వెంకట్, ఎస్‌కె కాసిం వలీ, ఎస్‌కె హెూమ్, ఎస్కె అప్రోజ్, ఎస్కె భాష, ఎస్కె మబూబ్ బాషా, రిటైర్డ్ ఆర్మీ, టిడిపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత రక్తదానం ఎన్టీఆర్ సేవాస్ఫూర్తికి నివాళి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

## రక్తదానంలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 18)
యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయటం ఎన్టీఆర్ సేవాస్ఫూర్తికి నివాళులు అర్పించడమే కాక ఎందరో జీవితాలలో వెలుగు నింపుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక గంగినేని ఫంక్షన్ హాల్ లో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" శిబిరం ఏర్పాటు చేయగా చీఫ్ విప్ జీవి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రక్తదానం చేసి ప్రాణదానం చేయండి" అన్నం నినాదంతో యువత ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం అంటే, మీరు దానం చేసిన రక్తం ద్వారా ప్రమాదంలో ఉన్నవారికి, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త జీవితాన్ని అందించడమే అన్నారు. రక్తదానం ఎంతో మానవతా సేవ అని దీనివల్ల దాతకు కూడా ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 405 మందికి పైగా యువకులు శిబిరానికి హాజరై రక్తదానం చేయగా యువతను అభినందిస్తూ ప్రాణదాతలుగా నిలిచిన వారిని ప్రశంసించి సర్టిఫికెట్లను అందజేశారు.

**రక్తదానంలో వినుకొండ ద్వితీయ స్థానం**

ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయగా వినుకొండ శిబిరానికి 405 మంది యువకులు హాజరై రక్తదానం చేశారు. తన పిలుపునందుకొని శిబిరానికి స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేసి రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిపిన యువకులకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అభినందనలు తెలిపారు.





# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

## ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 18)
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 30,వర్ధంతి సందర్భంగా ఆదివారం నెల్లూరు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి డిసిసి బ్యాంక్ చైర్మన్ మశీచూరు సూర్యనారాయణ రెడ్డి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచశీ గుర్తించేటట్లు చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ అన్నారు. వారు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. వారు ప్రవేశపెట్టిన అనేక పథకాలను పేద ప్రజలకు ఇప్పటికీ అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలిపారు. పార్టీ స్థాపించి అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ రాష్ట్ర ప్రజల సేవే పరమావధిగా అహర్నిశలు శ్రమించిన గొప్ప నేతని వారు ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఆంధ్రుల అన్నగా పిలవబడి ఎన్టీఆర్ తెలుగు తమ్ముళ్లు ఘనంగా స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి యువత ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ ఆశయా సాధన కోసం పనిచేస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, కొంకుల రాంబాబు, అరవ శ్రీనివాసులురెడ్డి, చెరుకూరి రవి కుమార్, భైరవ ప్రసాద్, బీరం జయరాంరెడ్డి, బుల్లెట్ కృష్ణారెడ్డి, గాజులపల్లి శంకర్‌రెడ్డి, కొలవరి వేణుగోపాల్, స్వప్న బార్ నరసారెడ్డి, పంగా శ్రీకాంత్‌రెడ్డి, పాటూరు రాధాకృష్ణారెడ్డి, బాలయ్య, ప్రసాద్‌రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# చెడునడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ప్రకాశం పోలీసులు

ఎవరైనా నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై చట్ట పరమైన చర్యలు
శాంతి భద్రతలకు, శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించేలా అల్లర్లు, గొడవలను ప్రేరేపితం చేసి అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)
శాంతియుత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, ఆదేశాల మేరకు పలు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్నా చెడు నడత కలిగిన వ్యక్తులు, పాత నేరస్థులు, షీటర్లకు(రౌడీ షీటర్స్) కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీస్ అధికారులు షీటర్ల యొక్క జీవనాధారం మరియు ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన యెడల చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదన్నారు. మహిళ, పిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఒక వ్యక్తి మీద షీట్ ఉన్నప్పుడు దాని ప్రభావం తనపై, కుటుంబపై కూడా ఉంటుందని, ఈ చెడునడత కలిగిన ఇమేజ్ నుండి బయటపడాలని, సత్ప్రవర్తన ఒక్కటే మార్గమని, అందరితో కలసిపోయి మంచిగా జీవనం సాగించాలన్నారు. షీటర్లు (రౌడీ షీటర్స్) వ్యవహార శైలి మార్చుకోకపోయినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించి కౌన్సిలింగ్ నిర్వహించారు.

# అభివృద్ధి మనతోనే సాధ్యం

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలో టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 18)
యర్రగొండపాలెం నియోజకవర్గంలో అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యం అని యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పేర్కొన్నారు. స్థానిక యర్రగొండపాలెం బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి గజమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని పది కాలాలపాటు పాలనలో ఉండేలా బలోపేతం చేసుకోవాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల వారికి టిడిపి అధికారంలో ఉండటం ఎంతో అవసరం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు మార్కాపురం జిల్లాగా చేయడం జరిగిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు కూడా మన హయాంలోనే పూర్తవుతుందన్నారు. మార్కాపురం జిల్లా అభివఅద్ధి వైపు దూసుకు వెళ్లడం ఖాయమన్నారు. అనంతరం యర్రగొండపాలెం పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మరియు చికిత్స పొందుతున్నవారికి పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వెంగల్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి సుబ్బయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం,
రెవెన్యూ క్లినిక్ నిర్వహణ
జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18) మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 19వ తేదీన సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోదకుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 18) ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డాక్టర్ వి వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టరేట్‌తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్‌లో, మండల తహశీల్దార్ల కార్యాలయాలలో ను తహశీల్దార్లు, ఎంపీడిఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని మీ కోసం వెబ్‌సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత కే అగ్రహారం




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 18) మండలంలోని కే అగ్రహారం గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని చౌతన్ లీడర్స్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ పే వాలెట్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన సి టి పి ఎల్ జి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కె అగ్రహారం ఇమ్ము లేవన్ జట్టు నిలిచింది. విజేతగా నిలిచిన జట్టుకు రూ.50,116, రన్నర్స్ కు రూ.25,116 నగదు తో పాటు ట్రోఫీ నీ చౌతన్ ట్రేడర్స్ కంపెనీ చైర్మన్ మామిడి ప్రదీప్ చేతుల మీదగా అందజేశారు. అనంతరం 40 వేల రూపాయలు విలువ గల క్రికెట్ కిట్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి తిరుపతిరెడ్డి, పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ ఎస్.కె చిన్న మస్తాన్, పిల్లి చక్రవర్తిరెడ్డి, వి ప్రసాద్, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల వెతలు డీఏ బకాయిలు

### 82 నెలల బకాయిలు పెండింగ్
### ఉద్యోగుల జీవనంపై ప్రభావం
### యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18) సిపిఎస్ ఉద్యోగులకు నామమాత్రంగా డిఏ విడుదల చేసిన కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు సంక్రాంతి కానుకగా ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ హై విమర్శించారు. ఆదివారం నాడు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన డీఏ, డీఆర్ బకాయిల సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోందన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు మొత్తం 82 నెలల డీఏ బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. వీటి జీఓలు, ప్రకటనలు వరుసగా వస్తున్నప్పటికీ ఉద్యోగి చేతికి మాత్రం ఒక్క రూపాయి కూడా అందకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. డీఏ అనేది ప్రభుత్వం ఇష్టానుసారంగా ఇచ్చే భిక్ష కాదని, అది ధరల పెరుగుదలకు ఇచ్చే పరిహారంగా గుర్తించాలని స్పష్టం చేశారు. ఉద్యోగి కుటుంబం జీవించడానికి అవసరమైన కనీస రక్షణ. నిత్యావసర వస్తువులు, ఇళ్ల అద్దెలు, విద్యా--వైద్య ఖర్చులు విపరీతంగా పెరుగుతున్న ఈ కాలంలో డీఏను కాగితాలకే పరిమితం చేయడం ఉద్యోగి జీవనంపై మౌన దాడిగా మారిందని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించాల్సిన డీఏ బకాయిల వివరాలు చూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో స్పష్టమవుతోందని వివరించారు. 22.75 శాతం డీఏ-18 నెలలు, 26.39 శాతం-16 నెలలు, 30.03 శాతం-15 నెలలు, 33.67 శాతం-12 నెలలు, 37.31 శాతం-21 నెలలు. మొత్తం కలిపితే 82 నెలల డీఏ బకాయిలున్నట్లు గుర్తు చేశారు. ఇవి కేవలం అంకెలు కావని ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ సర్వీస్ కాలంలో చేసిన కష్టానికి రావలసిన బకాయిలేనని తెలిపారు. ప్రతి నెల జీతంలో రావలసిన మొత్తాన్ని ఇవ్వకుండా, ప్రభుత్వం తన ఆర్థిక లోటును ఉద్యోగుల భుజాలపై మోపుతోందని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. 2018 జులై 1కు ముందు రిటైర్ అయినవారి డీఏ, డీఆర్ బిల్లులను ట్రెజరీలే సబ్మిట్ చేయాల్సి ఉన్నప్పటికీ, అనేక చోట్ల ఆలస్యం జరుగుతోందన్నారు 2020 డిసెంబర్ లోపు రిటైర్ అయినవారి సర్వీస్ పీరియడ్ బిల్లులు ల్యాప్స్ కావడంతో రీ-సబ్మిషన్ అవసరం ఏర్పడిందని తెలిపారు. రీ-సబ్మిట్ చేసిన కొందరికే బిల్లులు మంజూరయ్యాయని. వృద్ధాప్యంలో, ఆరోగ్య సమస్యలు పెరిగే సమయంలో డీఏ ఇవ్వకపోవడం మానవత్వ రాహిత్యమని ఉద్యోగ సంఘాలు విమర్శిస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించక పోవడం విచారకరమన్నారు. కాగా 2021లో రిటైర్ అయినవారికి డీఏ బకాయిలను పీఎఫ్‌లో అడ్జస్ట్ చేయాల్సి ఉన్నా, కొందరికి అడ్జస్ట్ కాగా మరికొందరికి కాలేదని. ఒకే ప్రభుత్వం, ఒకే నిబంధనలు ఉన్నప్పటికీ అమలులో అసమానత కొనసాగుతోందన్న ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఇంకా ప్రకటించాల్సిన డీఏలు కూడా పెండింగ్‌లోనే ఉన్నట్లు గుర్తు చేశారు. 2024 జులై 1 నుంచి 40.04 శాతం, 2025 జనవరి 1 నుంచి 41.86 శాతం, 2025 జులై 1 నుంచి 44.59 శాతం, అలాగే 2026 జనవరి 1 నుంచి వచ్చే డీఏ ఇప్పటికీ ప్రకటన దశకు చేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు ధరలు పెరుగుతూనే ఉండగా డీఏ ప్రకటనలు నిలిచిపోవడం ఉద్యోగుల ఆగ్రహానికి కారణమవుతోందని పేర్కొన్నారు. 12వ పీఆర్సీ ఎఫెక్ట్ డేట్ 2023జులై 1 అయినప్పటికీ రెండేళ్లకు పైగా గడిచినా కమిషన్ ఏర్పాటు చేయకపోవడం వల్ల ఉద్యోగులు సుమారు 31 నెలలుగా భారీ ఆర్థిక నష్టాన్ని భరిస్తున్నారని వారు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న 82 నెలల డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మిగిలిన డీఏలను తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి 30 శాతం ఐఆర్ ప్రకటించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఎన్టీఆర్ మెమోరియల్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యేలు

### ఫైనల్ మ్యాచ్ లో మార్కాపురం జట్టు పై గెలిచిన బేస్తవారిపేట











(షణ్ముఖ వెలుగు కంభం జనవరి18) మార్కాపురం జిల్లా కంభం పట్టణంలో జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో కీ.శే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ బహుమతుల ప్రధాన కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు & కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి , ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు లు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఫైనల్ మ్యాచ్ లో మార్కాపురం జట్టు బేస్తవారిపేట జట్టు తలపడగా మార్కాపురం జట్టుపై 23పరుగుల తేడాతో బేస్తవారిపేట గెలిచి ట్రోఫీ మరియు రెండులక్షల ప్రైజ్ మని గెలుచుకున్నారు.ఈ సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు ఆశయాలకు కట్టుబడి మార్కాపురం జిల్లాను అందరం కలిసి అభివృద్ధి పదంలో నడిపిస్తామని క్రీడలు ఆరోగ్యానికి ఎంతో అవసరమని ప్రతి రోజు ప్రతి ఒక్కరూ ఒక గంట క్రీడలకు కానీ, వ్యాయామానికి కానీ సమయం కేటాయించాలని తద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉందామని అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, మార్కాపురం డిఎస్పి యు నాగరాజు, కంభం సీఐ మల్లిఖార్జున, మూడు మండలాల ఎస్ఐలు, స్థానిక ఏఎంసి చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 18) మండల కేంద్రమైన పొన్నలూరులో ఆదివారం నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం అదొక సంచలనం తెలుగువాడి విశ్వరూపం వెండితెరపై రారాజుగా వెలుగొందారని రాజకీయాల్లో మహా నాయకుడిగా రాణించారని, తెలుగుజాతి ఆత్మగౌరవం సామాజిక న్యాయం ,ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీని నిర్మితమైందని సమాజమే దేవాలయం ,ప్రజలే దేవుళ్ళని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, సన్నమూరి నరసింహ, మధుబాబు, రమణయ్య, పిల్లి వెంకట్ నారాయణ, నరేంద్ర, మన్నెం మల్లికార్జునరావు, ఉన్నం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మనబ్రోలులో ఎన్టీఆర్ వర్ధంతి






(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, జనవరి 18) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలో గ్రామ నాయకులు ఏర్పాటు చేసిన వర్ధంతి సభ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, మాజీ డైరెక్టర్‌లు, మద్దిపాడు మండల సీనియర్ టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## ఎన్టీఆర్ అంటే ప్రజల్లో చెక్కుచెదరని అభిమానం ఎమ్మెల్యే ఏలూరి

## సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

## సమాజంలో విప్లవత్మక మార్పులకు ఎన్టీఆర్ నాంది

## ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు లోకేష్ పాలన

# తెలుగు జాతి కోసం పుట్టిన వ్యక్తి ఎన్టీఆర్ - మంత్రి గొట్టిపాటి











(షణ్ముఖ వెలుగు, కారంచేడు, జనవరి 18)

తెలుగు జాతి కోసం పుట్టి, తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ చూపిన అభివృద్ధి, సంక్షేమ బాటలు నేటికీ కొనసాగుతున్నాయని, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలను ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కొనసాగించాల్సిన పరిస్థితి రావడం ఆయన పాలనా దృష్టికి నిదర్శనమని అన్నారు. ఆదివారం కారంచేడు మండలం పోతినవారిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మలు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎదురేగి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్త ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం నూతన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, పోతినవారిపాలెం గ్రామంలో నూతన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఘనంగా స్వాగతించిన గ్రామస్తులకు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. 40 ఏళ్లుగా చెక్కుచెదరకుండా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. దేశంలో కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక రాజకీయ పార్టీ టీడీపీయేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఒంగోలులో మహానాడు సభను ఐదు లక్షల మందితో నిర్వహించి ఘనవిజయం సాధించిన ఘట్టాన్ని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమన్నారు. ఉమ్మివేస్తే కొట్టుకుపోయే పార్టీగా వైసీపీని విమర్శిస్తూ, 11 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీకి ఇంకా బుద్ధి రాలేదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కోసం పర్చూరు నియోజకవర్గానికి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలిచిన పోతినవారిపాలెం గ్రామానికి రావడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు కోసం గ్రామం మొత్తం సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమని పేర్కొంటూ గ్రామ పెద్దలు, యువకులను పేరుపేరునా అభినందించారు. నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ మన కుటుంబాల్లో భాగమైందని, ఎన్టీఆర్‌పై ప్రజల్లో ఉన్న చెక్కుచెదరని అభిమానమే ఆయన చేసిన సేవలకు నిదర్శనమన్నారు. పేదవాడికి గూడు, రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సగభాగం హక్కు వంటి విప్లవాత్మక సంస్కరణలను ఎన్టీఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. 2019--24 మధ్య జరిగిన అరాచక పాలనకు భిన్నంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణయుగం దిశగా అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యుత్ శాఖను సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రక్షాళన చేస్తూ, ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మన కుటుంబాలకు చెందిన ఆస్తిలాంటిదని, భవిష్యత్ తరాలకు కూడా ఈ పార్టీని వారసత్వంగా అందించాల్సిన బాధ్యత మనందరిదని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఉత్సాహంగా జరుగుతున్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అన్న ఎన్టీఆర్ సిద్ధాంతాలను గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్--2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండింట్లో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ఎన్టీఆర్ కోహినూర్ వజ్రంలాంటి మహానాయకుడని పేర్కొంటూ, 2029లోనూ తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులు

స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం పర్చూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. క్యాంపు కార్యాలయంలోని వ్యాయామశాలను పరిశీలించిన ఎమ్మెల్యే, అనంతరం మార్టూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. మార్టూరు టౌన్, ఇంకొల్లు పట్టణాల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో పార్టీ కార్యకర్తల సమక్షంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మధ్యాహ్నం దగ్గుబాడు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కరేడు గ్రామంలో ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 18)

మండల పరిధిలోని కరేడు గ్రామంలో ఆదివారం శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు కరేడు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తదుపరి నాయకులంతా కలసి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు ఉన్న నేలటూరి ఆదామ్, కన్నా ప్రసాద్, సుంకర సంచిరామిరెడ్డి, మంచిరాజు రాంబాబు, మెట్ట శ్రీనివాస్‌రెడ్డి, చిట్టా ప్రభాకర్, రెడ్డిరాగలగడ్డ బ్రహ్మయ్య, మల్లవరపు వెంకట్రావు, కోమట్ల వెంకట్రావు, గుమ్మడి శీను, సంకేపాల్ చందర్రావు, పెల్లేటి హరిబాబు,పోర్ట్ వెంకటరావు, మన్మోహన్, కిట్టు, కొల్లి లోకేష్, కరేటి గోపాల్, పున్నెపల్లి శీను, ఏలియా, చిన్న, బ్రహ్మయ్య, డేవిడ్, హరిమక్కే, శోభన్ మక్కే, మురళి, వాయిల మస్తాన్, పోలిశెట్టి, చిరుతోటి సుబ్బారావు, లక్ష్మయ్య, సంకె కోటేశ్వరమ్మ, కోమట్ల ఎంకమ్మ, జాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భాధితులకు వైసిపి నాయకుల భరోసా



(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, జనవరి 18)

ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామంలో ఆదివారం పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి అదేశాలతో ఇంకొల్లు మండల అధ్యక్షులు చిన్ని పూర్ణ రావు, జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకర్, పార్టీ శ్రేణులతో కలసి నాగండ్ల గ్రామంలో జరిగిన ఘటనలో తీవ్రంగా గాయపడిన కయ్యాల సింగయ్య యాదవ్, కయ్యాల కోటేశ్వరమ్మ, కయ్యాల తిరుపతమ్మ, కయ్యాల శ్రావణి కయ్యాల ఆంజనేయులు, ఆవల నాగరాజు, సర్పంచ్ భర్త కంచుగంటి వెంకటేశ్వర్లు పరామర్శించి వారికి పార్టీ అండగా వుంటుందని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్ని పూర్ణరావు, బండారు ప్రభాకర్, రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రటరీ బట్టు అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు తలకాయల కోటి, ముప్పవరపు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఉచిత మెగా రక్త దానం శిబిరం





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 18)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా అట్లూరు మండలం టిడిపి అధ్యక్షులు పాపుదిప్పు మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నాయకులుతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొండూరు పంచాయతీ ఏఏ గ్రౌండ్ ఆవరణలో ఉచిత రక్త దానం శిబిరాన్ని నిర్వహించారు, అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఇటీవల జరిగిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీఐఐసీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాదరెడ్డి, ఏపీ రోడ్డు ట్రాన్స్పోర్ట్ కమిషన్ డైరెక్టర్ రశీతు, బిజెపి కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, టిడిపి మాజీ మండల అధ్యక్షులు బోవిల్ల అమర్నాథ్‌రెడ్డి, కొత్తపు మునిరెడ్డి, బోవిళ్ళ జయ కృష్ణారెడ్డి, పొన్నవోలు సాంబశివారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మన్యం మహేశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాజగోపాల్‌రెడ్డి, పాటూరు చిలిపి కృష్ణారెడ్డి, డిసిసి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ వెంకట సుబ్బారెడ్డి, బొవిల్ల విష్ణువర్ధన్‌రెడ్డి, మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సీనియర్ గంగిరెడ్డి, బి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, బి విజయసింహారెడ్డి, ఎస్ సమరసింహారెడ్డి, యం కార్తీక్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# వైసీపీ గ్రామ కమిటీలు నియామకం

(షణ్ముఖ వెలుగు, కారంచేడు, జనవరి 18)


మండలంలోని కారంచేడు, యర్రంవారిపాలెం గ్రామం, తిమిడితిపాడు నందు కారంచేడు మండల పరిశీలకులు పులఖండం రామకృష్ణరెడ్డి పర్యవేక్షణలో కారంచేడు మండల అధ్యక్షులు జువ్వా శివరామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ కమిటీలను నియామించారు. ఈ కార్యక్రమంలో కారంచేడు గ్రామ అధ్యక్షులు యార్లగడ్డ పాపారావు, యర్రంవారిపాలెం గ్రామ అధ్యక్షులు యర్రం రోసిరెడ్డి, యర్రంవారిపాలెం గ్రామ సర్పంచ్ ఈవూరీ శ్రీనివాస్‌రెడ్డి, తిమిడితిపాడు గ్రామ అధ్యక్షులు బడుగు కుటుంబరావు, మండల సెక్రటరీ బోడావుల శ్రీనివాసరావు, జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ దండ చౌదరి, యార్లగడ్డ శ్రీకాంత్, యార్లగడ్డ కోటయ్య, జిల్లా ఎస్టీ సెల్ మొగిలి నాగేశ్వరరావు, బోయిన హరి, బట్టు అనిల్ కుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు యర్రం లక్ష్మారెడ్డి, యర్రం వారిపాలెం ఎంపిటిసి భవనం వెంకటేశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నూరు అహమ్మద్, బడుగు కృపారావు, జూపల్లి శాంసన్, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.





# నేరాల నియంత్రణకు పాత బిల్డింగులు, శివారు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచిన ప్రకాశం పోలీసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 18)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడం, నేరాలను నియంత్రించడం, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడం లక్ష్యంగా ఆదివారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని పాత, పాడుబడిన బిల్డింగులు, అలాగే శివారు ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలు మరియు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. ఈ నిఘా ద్వారా నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నారు. డ్రోన్ కెమెరాల సాయంతో గుంపులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అక్రమ కార్యకలాపాలను వెంటనే గుర్తించి తక్షణమే చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడింది. నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విధమైన సాంకేతిక నిఘా వల్ల జిల్లాలో నేరాల తగ్గింపుతో పాటు ప్రజల్లో భద్రతాభావం మరింత పెరుగుతుందని పోలీస్ అధికారులు తెలిపారు. పాత బిల్డింగులు లేదా శివారు ప్రాంతాల్లో ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 112 నెంబర్‌కు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 కు సమాచారం అందించాలని పోలీస్ అధికారులు కోరారు.







# తలార్లపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జనవరి 18)

మండలంలోని తలార్లపల్లి గ్రామంలో తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్, యూనిట్ ఇంచార్జ్ కుంట కోటిరెడ్డి, సీనియర్ నాయకులు ఆళ్ల గురువారెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఈపెనగళ్ళ యోగేశ్వరరావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గుడిపూడి ఏసురత్నం, గ్రామ నాయకులు తులసి రావు, మద్దిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఎప్పటికీ చిరస్మరణీయమని ఈ సందర్భంగా వారు కొనియాడారు.